ఉద్యమస్ఫూర్తికి ప్రతీక 'ఐలమ్మ'

- జయంతి వేడుకల్లో పలువురు వక్తలు
- ఘనంగా నివాళులర్పించిన నేతలు
- ఐలమ్మ ఆశయాల సాధనకు పాటుపడాలని పిలుపు



పరిగి: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, సిబ్బంది

తాండూరు పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ :తెలంగాణ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని గురువారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పరిగిలోని ఆమె విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. ఐలమ్మకు నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, హిందూ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వర్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య, రజక సంఘం నాయకులు పెద్దలాల్ ఆంజనేయులు, రాములు, నర్సింహులు, శేఖర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. తాండూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా విజయ విద్యాలయ హైస్కూల్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డిలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ త్యాగనిరతిని కొనియాడారు. పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, బీసీ సంఘం నాయకులు రాజ్‌కుమార్, సయ్యద్ షుకూర్, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. దుద్యాల మండల కేంద్రంలో టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, జీహెచ్ఎం విజయరామారావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బంట్వారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులకచర్ల మండల కేంద్రంలో రజక సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఐలమ్మ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చౌడాపూర్ మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

దుద్యాలలో ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



చౌడాపూర్ మండల కేంద్రంలో...

కులకచర్లలో రజక సంఘాల ఆధ్వర్యంలో..

గ్రామ సమస్యలు పరిష్కరించాలని వినతి

'కడా' అధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న కుదురుమల్ల గ్రామస్తులు

కొడంగల్, సెప్టెంబర్ 26: దుద్యాల మండలం కుదురుమల్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్తులు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సరైన రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను వేడుకున్నప్పటికీ ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని, కనీసం మీరైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. డైనేజీ, రోడ్డు సౌకర్యాలు లేని కారణంగా ఎక్కడి మురికి నీరు అక్కడే నిలిచి ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మడిగె శ్రీనివాస్, జూలపల్లి సాయిలు, పద్ద లక్ష్మణ్, ప్రకాశ్, శివకుమార్, ఎం. శ్రీనివాస్, గోరిపల్లి సాయిలు, కృష్ణప్ప, అశోక్, బంజప్ప, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆటల పోటీలు..

వికారాబాద్,సెప్టెంబర్ 26 :అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ కొత్తగాడి సమీపంలోని మహిమ మినిస్టీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించారు. క్యారం బోర్డ్, చదరంగం , కుర్చీ లాట, అంత్యాక్షరి తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వెంకటేశ్ మాట్లాడుతూ వయోవృద్ధులు ఎవరిపైనా ఆధారపడకుండా స్వచ్ఛందంగా తమ కాళ్లపై తాము నిలబడే విధంగా శాఖ తరపున అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. వయోవృద్ధులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567కు ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో సామాజిక తనిఖీ

వికారాబాద్, సెప్టెంబర్ 26 : 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మోమిన్‌పేట మండల కేంద్రంలో గురువారం డీఆర్‌డీవో ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ స్టేట్ ఆఫీసర్ దత్తు నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు ఆడిట్ నిర్వహించారు. ఈ పథకం ద్వారా చేపట్టిన 716 పనుల్లో చెల్లించిన ఉపాధి వేతనాలు రూ. 6,97,44,063లు, మెటీరియల్ చెల్లింపులు 12,20,020లు మొత్తం రూ.7,09,64,083లు పనులకు ఆడిట్ నిర్వహించారు. ఈ నెల 18 నుంచి 25 వరకు మండల పరిధిలోని గ్రామాల్లో తనిఖీలు చేసి గ్రామ సభలు నిర్వహించి తుది నివేదికను గురువారం చర్చించినట్లు డీఆర్‌డీవో శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీడీ సరళ, ఎంపీవో యాదగిరి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో శవమై తేలాడు..

- తమ్ముడి మృతిపై అనుమానం ఉందని అన్న ఫిర్యాదు

పరిగి, సెప్టెంబర్ 26: మూడు రోజులుగా కనిపించని వ్యక్తి చెరువులో శవమై తేలాడు. ఈ ఘటన పరిగి మండలం రాఘవాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన మహ్మద్ నిజామ్ ఈనెల 23వ తేదీ నుంచి కనిపించడం లేదని పరిగిలో ఉంటున్న అతడి అన్న జహంగీర్‌కు గురువారం వడ్డె వెంకటయ్య ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వెళ్లి వెతకగా పొలం దగ్గర గల చెరువు గట్టు మీద నిజాం దుస్తులు ఉన్నాయి. చెరువులో పరిశీలించగా చెరువు ముందలి గట్టు వైపు నిజాం శవం నీటిపై తేలి ఉన్నది. కుటుంబసభ్యులు నిజాం మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. ఇటీవల తమ తమ్ముడి భూమిని అమ్మించిన ఏర్పుల జంగయ్య, భాను, దేశి దాబా నడిపే వ్యక్తులపై అనుమానం ఉందని అన్న జహంగీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల భూమి అమ్మించిన డబ్బులు తమ తమ్ముడికి ఇవ్వకుండా వారి దగ్గరే పెట్టుకున్నారని, నిజామ్ చనిపోతే డబ్బులు తమకు మిగిలిపోతాయని వారు చంపి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

నేడు సమీక్షా సమావేశం

పరిగి, సెప్టెంబర్ 26 : అభివృద్ధి పనులపై మండల స్థాయి సమీక్షా సమావేశం స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన 27వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు పరిగిలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో జరుగుతుందని ఎంపీడీవో ఎం.ఎ.కరీం తెలిపారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు పుస్తకావిష్కరణ

బషీరాబాద్, సెప్టెంబర్ 26 : విద్యార్థులు రచించిన కవితల సంకలన పుస్తకం 'గొట్టిగఖుర్ధు మణిపూసలు'ఆవిష్కరణ శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు గొట్టిగఖుర్ధు జిల్లా పరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో వడిచర్ల సత్యం రూపొందించిన మణిపూసల కవితా ప్రక్రియలో తమ పాఠశాలకు చెందిన 52 మంది విద్యార్థులు అనేక రకాల అంశాల గురించి రాసిన స్వీయ కవితలు..ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. వడిచర్ల సత్యం సంపాదకత్వంలో వెలువడిన గ్రంథం విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యానికి, ఆలోచనా శక్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీవేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.

'అటవీభూమిలోకి ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ధారూరు, సెప్టెంబర్ 26: అటవీ భూమిలోకి ప్రవేశించి, కాల్వను పూడ్చి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి ధారూరు అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి హేమ గురువారం ధారూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 23న అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ధారూరు మండల పరిధిలోని రాంపూర్ తండా సమీపంలో సోలార్ ప్లాంట్ వద్ద అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, చెట్లను ధ్వంసం చేసిన కాలువను పూడ్చి వేశారు. అక్కడే ఉండే రైతు రవీందర్ ను వివరాలు అడుగగా తానే చెట్లను తొలగించి, కాలువను పూడ్చి పొలానికి బాట వేసుకున్నట్లు తెలిపాడు. అక్రమంగా అటవీ భూమిలోకి ప్రవేశించి, కాలువను పూడ్చి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని ధారూరు పోలీసులకు పిర్యాదు చేశారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య

ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా నేతలు

వికారాబాద్, సెప్టెంబర్ 26 : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన హెల్త్‌కార్డులు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, 317 జీవో తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ వికారాబాద్ జిల్లా కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అమర్నాథ్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటరామిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయూ టీఎస్ చేపట్టిన పలు విషయాలపై చర్చించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, పత్రికా సంపాదకవర్గ సభ్యుడు ఇన్నారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పౌష్టికాహారంపై అవగాహన

పౌష్టికాహార వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న నీడీపీవో వెంటేశ్వరమ్మ

వికారాబాద్,సెప్టెంబర్ 26 :అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని శివారెడ్డిపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణమాసం, పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా గర్భిణులు, బాలింతలకు అందించాలని సూచించారు. పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం నీడీపీవో వెంకటేశ్వరమ్మ తల్లులకు అంగన్‌వాడీ టీచర్లకు తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు ఉండే వంటకాలు ప్రదర్శనకు ఉంచి పోషకాహార విలువలపై వివరించారు. కార్యక్రమంలో మెప్మా వెంకటేశం, పాఠశాల హెచ్ఎం మంజుల, సూపర్‌వైజర్లు నర్సమ్మ, శాంత, కళావతి, గీత, అంగన్‌వాడీ టీచర్లు జరీనా, నిర్మల, వరలక్ష్మి, రామ్‌దాస్, బాబు పాల్గొన్నారు.

'విద్యాభివృద్ధికి నా వంతు కృషి చేస్తా'



నూతన ఎంఈవో నర్సింగ్ రావును సన్మానిస్తున్న ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు

పెద్దేముల్, సెప్టెంబర్ 26 : మండలంలోని పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని పెద్దేముల్ మండల నూతన ఇన్‌చార్జి ఎంఈవో నర్సింగ్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఇదివరకు ఉన్న ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్యగౌడ్ నుంచి నూతన ఎంఈవోగా చార్జి తీసుకొని పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడతానన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమానమని.. పదవుల్లో తేడాలు ఉండొచ్చుకానీ, చేసే పనిలో తేడాలు లేవని, ప్రతి ఒక్కరూ పెద్దేముల్ మండల విద్యాభివృద్ధికి, మండలానికి విద్యాపరంగా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన ఎంఈవోను పీఆర్ టీయూ మండల శాఖ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్, కార్యదర్శి వెంకట్ రెడ్డి, కొండాపూర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గోబ్రూనాయక్,ఆయా పాఠశాలల జీహెచ్ ఎంలు సునీత, అక్కమహదేవి, శివకుమార్ తదితరులు ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.

క్రీడాకారులకు ఉపాధ్యాయుల అభినందనలు

కొడంగల్, సెప్టెంబర్ 26: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోన్ స్థాయిలో నిర్వహించిన టోర్నమెంట్ సెలక్షన్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభను కనబరచడంతో ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు. గురువారం విద్యార్థినులకు ఎంఈవో రాంరెడ్డి బహుమతులతో పాటు సర్టిఫికెట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కబడ్డీ విభాగంలో అండర్ 17లో ద్వితీయ, అండర్ 14 జూనియర్ బాలికల ఖోఖో విభాగంలో కూడా ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BASHEER AHMED, R/o. H.o. 24-90, Kouser Masjid Colony, Farooqnagar, Rangareddy District-509 216, Telangana State has Changed My Name as MOHAMMED BASHEER AHMED, S/o. Ismail Ahmed. NT-Par

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బత్తుల నరేష్ తండ్రి చిన్న వెంకటయ్య వయస్సు: 26 సంఱు, R/o H.No: 1-21, బ్రిన్నదర్‌పల్లి గ్రామము, హన్వాడ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that the piece and parcel of land bearing admeasuring 181.00 Sq. Yds in survey No.32/A/1/1/2, Ward No.16, Block no.1, situated at Chinnadharpally village & Grampanchayath, Hanwada Revenue mandal, Mahabubnagar Muncipality & District, Telangana State. **Boundaries: North:** 12.0 feet road, **South:** Harijan Sailu Agricultural land, **East:** Bathula Venkatiah Non-Agricultural land, **West:** House of Raghunandan Goud.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఉప్పు మల్లీశ్వరి, భర్త ఉప్పు చంద్రశేఖర్, వయస్సు: 29 సంఱు, R/o H.No: 4-7, దోనూర్ గ్రామము, మిడ్జిల్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that the house bearing No.4-241 A Block No.4, admeasuring 180.00 Sq. Yds with Built up plinth area Tin Roofing 150.00 Sq. fts situated at Donur village and Grampanchayath, Midjil Mandal, Mahabubnagar District. **Boundaries: North:** House of Anagalla Raju, **South:** Open place, **East:** House of Nelakanti Yadaiah, **West:** G.P. road.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ముచ్చింతల చెన్నమ్మ (తండ్రి బాలకిష్టయ్య) భర్త ముచ్చింతల బాలయ్య అలియాస్ ఎల్ల మొల్ల బాలయ్య వయస్సు: 64 సంఱు, R/o H.No: 1-36, రావులపల్లి గ్రామము, భూత్పూర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that the house bearing No.1-131, Block No.1, admeasuring 159.73 Sq. Yds with Built up RCC plinth area Roofing 609.50 Sq. fts, situated at Ravulapalli village and Grampanchayath, Boothpur Mandal, Mahabubnagar District. **Boundaries: North:** C.C. Road, **South:** Open Place of Temple, **East:** Open Plot of M. Narsimulu, **West:** House Belongs to M. Bheemaiah.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా వడ్డే యాదయ్య తండ్రి వడ్డే మారుతి, వయస్సు: 32 సంఱు, R/o H.No:1-1-70/12/10, మొఘిసనగర్ FCI గోడౌన్ చౌరస్తా, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that the open plot no.67, Ward No.17, Block No.6, total an extent of 200 sq. Yards in Sy. Nos.319 & 320 situated at Boyapalli village, Mahabubnagar Mandal & Municipality, Mahabubnagar District, T.S., **Boundaries: North:** Plot No.68, **South:** Plot No.66, **East:** Plot No.75, **West:** 30-0 wide road.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను గంధం శ్యాము తండ్రి గంధం బుచ్చయ్య age 28 years, R/o Plot no.124, Injapur village, Abdullapurment Rev. Mandal, Rangareddy District, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఈ యొక్క ఆస్థి పై ఎవరికైన ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that piece and parcel of the open land bearing plot no-1668 eastern part, admeasuring an area of 83 sq. yards or it's equivalent to 69.39 sq. mtrs (out of 364 sq. yards) in survey No's 353 & 354 situated at Torrur village, Abdullapurmet, Muncipality, Registration, Sub District, Vanastalipuram T.S.,,,. **Boundaries: North:** Neighbour's land, **South:** 30-0 wide road, **East:** Plot no-1667, **West:** Plot No-1668 western part.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మండ్ల చెన్నయ్య తండ్రి మండ్ల సత్యయ్య age 31 years, R/o H.No: 2-66, గ్రామము గుండేడ్, మం॥ బాలానగర్, జిల్లా॥ మహబూబ్‌నగర్, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
Schedule of the property:
All that the piece and parcel of plot no-11, admeasuring 262.00 sq.yards, equivalent to 219.03 sq. mtrs in survey no's 171/ఆ/1 & 171ఆ/2 (Vide DTCP T.L.P no. 125/2018/H) situated at Gunded village and Grampanchayath, Balanagar Mandal, Mahabubnagar District, Telangana State. **Boundaries: North:** 33 feet wide road, **South:** Plot no.10, **East:** 40 feet wide road, **West:** Land of other's.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్ షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నందారం ప్రవీణ్ కుమార్ తండ్రి నందారం పెంటయ్య వయస్సు: 36 సంఱు, R/o H.No:2-1, బూర్గుల గ్రామము, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్థిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైనా ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క